1

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, జూలై 25, 2025


# మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత

## హుజురాబాద్ బస్ స్టాండ్ సమస్యలు పరిష్కరిస్థాం - బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడు
## స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం : ప్రణవ్

**జమ్మికుంట, జూలై 24 (నినాదం):** ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి మహిళలకు ఆర్థికంగా చేయూతనిస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని బస్ స్టాండ్ ను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా బస్ స్టాండ్ లో ఉన్న పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి,పరిష్కరిస్తానని తెలిపారు.అనంతరం ప్రణవ్ మీడియాతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పెట్టిన తర్వాత ఇప్పటివరకు 200 కోట్ల మంది మహిళలకు ఉచిత టికెట్ లను ఇచ్చామని,6,800 కోట్ల ప్రయాణ చార్జీలను మహి ళలు ఆదా చేసుకున్నారని,ఇదొక చరిత్ర అని అన్నారు.హుజురాబాద్ డిపో పరిధిలో దాదాపు 1,34,02,821 మందికి సుమారు 53 కోట్లు ప్రయాణ ఛార్జీలను మహిళలు ఆదా చేసుకున్నారని అన్నారు.బీఆ ర్ఎస్ పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల్లో చేసి చూపెట్టింది అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని,విమర్శించనవారే కితాబు ఇస్తున్నారని అన్నా రు. మహిళలను ఆర్థికంగా చేయూత ఇవ్వాలనే ఉద్దేశ్యంతో మహిళా సంఘాలకు బస్ నడుపుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం నుండి కల్పించామని అన్నారు.విజయవంతంగా పథకాన్ని నడిపిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**దళిత బంధు ఆపింది కౌశిక్ రెడ్డి...**

దళిత బంధు విషయంలో కౌశిక్ రెడ్డి డ్రామాలు ఆడుతున్నాడని,ఉప ఎన్నికల సమయంలో ప్రారంభమైన దళిత బంధు పథకం హుజురాబాద్ నియోజకవర్గంలో అందరికి ఇవ్వకుండా కౌశిక్ రెడ్డి కుట్రలు చేశారని అన్నారు.ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్సీ గా ఉండి ఆనాడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో సమాధానం చెప్పాలని అన్నారు.కేవలం ఓట్ల రాజకీయం కోసం వారిని వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోపే దళిత సంఘాల నాయకులకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై పలు దఫాలు చర్చించగా గత జనవరిలో ఫ్రీజింగ్ ఎత్తివేశామని,ప్రభుత్వంలో ఉండి చేయలేక ఇప్పుడు మా ప్రభుత్వం చేస్తుంటే కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని, దళితులు ఎవరు అధైర్యపడిద్దని, ఆలస్యమైన అర్హులైన ప్రతి లబ్ధిదారునికి దళిత బంధు నిధులు అందజేస్తామని,దళారులను నమ్మి మోసపోవద్దని అని అన్నారు.

**ఇల్లిస్తాం, ప్రభుత్వ పథకాలను అందరికీ అందజేసేలా కృషి చేస్తా....**

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని,ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మింగుడు పడడం లేదని, అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఇళ్ళు అయినా హుజురాబాద్ పేద ప్రజలకు ఇచ్చాడా అని ప్రశ్నించారు? కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా పంచలేదని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో 3500 ఇళ్లను మొదటి విడతగా అందజేశామని,బేస్మెంట్ వరకు పూర్తైన ఇళ్లకు డబ్బులు కూడా పడ్డాయని,మొదటి కౌశిక్ రెడ్డి కళ్ళు



పెద్దగా చేసి చూస్తే ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలు కనిపిస్తాయని అన్నారు.కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను త్వరలో మరమ్మతులు చేసి లబ్ధిదారులకు అందిస్తామని అన్నారు.సన్నబియ్యం,రేషన్ కార్డులు, ఆరోగ్య శ్రీ,రైతు భరోసా, రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.

**బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం...**

బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటల రాజేందర్ మధ్య జరుగుతున్న అంతర్గత పార్టీ విషయాల్లో కౌశిక్ రెడ్డి దూరడం చూస్తే బీజేపీ ట్రాప్ లో కౌశిక్ రెడ్డి పడుతున్నాడని అందుకే బండి సంజయ్ కు మద్దతుగా మాట్లాడుతున్నాడని ప్రణవ్ ఆరోపించారు.బీజేపీ,బీఆర్ఎస్ దొందూ దొందే అని ఎలక్షన్ నుండి చెప్తున్న అని ఇప్పుడు కౌశిక్ రెడ్డి మాట్లాడడం చూస్తుంటే నిజమని తెలుస్తుందని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 5 మండలాల్లో,2 పట్టణాల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని అన్నారు.హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడుతుందనీ ధీమా వ్యక్తం చేశారు.



## జిల్లా విద్యాధికారిని కలిసిన టీఎన్జీవోల సంఘం నాయకులు

**కరీంనగర్, జులై 24(నినాదం):** జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ ని కరీంనగర్ టీఎన్జీవోల సంఘం నాయకులు శాలువా, పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యారంగంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించారు. ఉద్యోగుల సమస్యలు, అభ్యున్నతి అవకాశాలపై చర్చించడమేగాక, సంబంధిత విషయాలపై అధికారులతో సహకారంతో ముందడుగు వేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు, కేంద్ర సంఘ నాయకులు నాగుల నరసింహ స్వామి, గూడ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళ చైర్మన్ ఇరుమల్ల శారదా, అర్సవెల్లి రాజేశ్వర్ రావు, నాల్గవ తరగతి సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## పాఠశాల విద్యార్థులకు గొడుగుల పంపిణీ
## వీణవంక పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిపి



**జమ్మికుంట, జూలై 24 (నినాదం)** సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు విజిబుల్ పోలీసింగ్ పై ఫోకస్ చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలాం అన్నారు. గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లోని వీణవంక పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటి ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న 40 మంది విద్యార్థులకు పోలీస్ తరఫున గొడుగులను అందజేశారు. సిపి గౌడ్ సలాం పోలీస్ స్టేషన్ సిబ్బంది వివరాలతో పాటు వారి వినియోగిస్తున్న కిట్లను గురించి ఆరా తీశారు. ప్రస్తుతం నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రద్దీ ప్రాంతాలలో పది సీసీ కెమెరాలు కమిషనర్ ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో సిడిఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటివి అన్ని రకాల సాఫ్ట్వేర్ అప్లికేషన్లపై పూర్తిస్థాయిలో పట్టు సాధించి వాటిని రోజువారి విధుల్లో విరివిరిగా వినియోగించాలని సూచించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ లకు పోలీస్స్టేషన్లో అన్ని రకాల విధులు నేర్చుకోవాలని రికార్డు నిర్వహణతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, పెట్రోలింగ్ సామాన్ల వంటి వీధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. రౌడీ షీటర్లు హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించుతూ ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారాన్ని నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ లక్ష్మీనారాయణ ఎస్ఐ తిరుపతి తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల రహదారులను పూర్తి స్థాయిలో నిర్మాణం

## గ్రామాల లింక్ రోడ్లన్ని పూర్తి చేస్తాం - ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పలు రహదారుల నిర్మాణ పనుల శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, జూలై 24(నినాదం):** గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం రహదారుల నిర్మాణాలన్ని పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రహదారుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.గోళ్లపాడు నుండి రామన్నపేట వరకు 352 లక్షల రూపాయలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, పల్లెగూడెం – మంగళగూడెం ఆర్&బి రోడ్డు నుండి ఊటవాగు తండా వరకు 75 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు పునఃనిర్మాణం పనులకు, మంగళగూడెం నుండి సర్వే నెం. 272 వరకు 165 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్ నిర్మాణం, కొత్తూరు నుండి లకావత్ తండా వరకు 220 లక్షలతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో బురద లేని అంతర్గత రోడ్డు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా కొనసాగిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా



అమలు చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా ఉగాది నుండి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. 22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో మంజూరు చేశామన్నారు. ఒక్కొక్క విడతులుగా ఇంక మూడు విడుతలుగా ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాలేదని ఎవ్వరు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచి, రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఎన్నో కార్యక్రమాలు అమలుచేసి, అర్హులకు అందజేస్తున్నామని, ఇంకనూ చేయాల్సివుందని, ప్రభుత్వానికి అండగా నిలవాలని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, డిఇ మహేష్ బాబు, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాలనీలో వైద్య శిబిరం

## పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం - హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి




**జమ్మికుంట, జూలై 24 (నినాదం):**

వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో గురువారం డాక్టర్ మహోన్నత పటేల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 54మంది కాలనీ ప్రజలకి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 4 గురు జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ శిబిరానికి వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత డ్రైడే ప్రత్యేకత గురించి దోమల నివారణ అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను కాలనీ ప్రజ లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహోన్నత



# ముల్కనూర్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

**భీమాదేవరపల్లి జూలై 24 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజక వర్గంలోని భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతరాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్ డి షరీఫుద్దీన్ మాజీ మండల అధ్యక్షులు మారుపాటి మహేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ మాడిశెట్టి కుమారస్వామి ముల్కనూర్ మాజీ ఎంపీటీసీ ఆప్పని పద్మ బిక్షపతి రత్నగిరి మాజీ ఎంపిటిసి మహబూబ్ అలీ ఎర్రబెల్లి మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ వంగర మాజీ సర్పంచ్ కాల్వ సునీత సంపత్ యాదవ్ ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం వంగర గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనుక రాములు గట్ల నర్సింగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు సుకుమార్ కొత్తకొండ గ్రామ శాఖ అధ్యక్షులు కోక్కరకొండ రాజు మండల ప్రధాన కార్యదర్శి కొండ్రా రజనా చారి కార్యదర్శి ఖండే సుధాకర్ యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు గద్ద కుమారస్వామి ఎర్రోజ్ వినయ్ గుడికందుల పూర్ణచందర్ గుడికందుల రాజు, రాజు యాదవ్ నల్లగొని కనకయ్య కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం
## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి

**కోదాడ,జూలై 24 (నినాదం):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అనంతగిరి మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు.గురువారం కోదాడ మాజీ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అదేశానుసారం అనంతగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పి.వీరయ్య నివాసంలో ఆ పార్టి మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా నల్లా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు పేర్కొన్నారు.రాబోయే కాలంలో కూడా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కార్యకర్తలు ఆధైర్య పడొద్దని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని,ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని నాయకులకు,కార్యకర్తలకు వారు సూచించారు.అదేవిధంగా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ది చెబుతారని వారు అన్నారు.అంతకుముందు మాజీ ఐటీ శాఖా మంత్రి జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ శ్రీనివాస్,సీనియర్ నాయకులు పి.వీరయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మాల వెంకటప్పయ్య,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు భూక్యా బోస్,సీనియర్ నాయకులు బెల్లంకొండ ఏడుకొండలు,అజ్బీర శ్రీను,సయ్యద్ సైదా,మోజెస్,పాపిరెడ్డి,భూక్యా శ్రీను,మేళ్లచెరువు గురవయ్య,కాసాని వెంకటేశ్వర్లు,కంటూ శ్రీకాంత్,దారావత్ సైదా నాయక్,దొంగరి నాగేశ్వరావు,చార్లెస్,ఎబి శివ,యాకోబ్,నాగరాజు,రాములు,వీరబాబు,భరత్,భిక్షం,శేఖర్,సురేష్ ఎబి ప్రకాశం,ప్రభాకర్,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ని గెలిపిద్దాం

## ఎన్నికల సన్నాహాక కమిటీ ఇంచార్జి లక్ష్మారెడ్డి



**కరీంనగర్, జులై 24(నినాదం):** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ని గెలిపించే విదంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని ఎన్నికల సన్నాహాక కమిటీ మండల ఇంచార్జి, కరీంనగర్ వెస్ట్ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి కార్యకర్తలకు సూచించారు. మండలం లోని కొత్తపల్లి గ్రామంలో గురువారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించారు. గతం లో పని చేసిన ఎంపీటీసి, సర్పంచ్ ల వైపల్యాలను ఎండగట్టేవిధంగా ప్రతీ గ్రామం లో కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. దేశం లో అమలుపరుస్తున్న ప్రతీ సంక్షేమ పథకం గ్రామాల్లో కూడా అమలవుతున్నాయని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కేవలం బీజేపీ కే సాధ్యమని అన్నారు. సరైన సమయంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల పరిపాలన, అభివృద్ధి కుంటుపడిపోతున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 6 గ్యారంటీల పరిస్థితి పై ప్రశ్నించాలని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి తో పాటుగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ఎందుకు జరగడం లేదని ప్రశ్నించేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని సూచించారు.పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి,బీజేవైఎం రాష్ట్ర నాయకురాలు చాడ అనితా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, తదితరులు సమావేశం లో పాల్గొన్నారు.

# పాలకవీడు మండలంలో బిజెపి సన్నాహక సమావేశం

**హుజూర్నగర్ పాలకవీడు జులై 24 నినాదం :** పాలకవీడు మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రామావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల సనాహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్, ఎంపిటిసి ఎన్నికల ప్రభారీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్థనబోయిన విజయకుమార్, జడ్పీటీసీ ప్రభారి జనిగల శ్రీను, కన్వీనర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండ్రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేసినారు,,, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభారీలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని బలోపేతం చేస్తూ ఈ స్థానిక ఎన్నికలే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఓటును ఉపయోగించుకుంటూ గెలుచుకుంటూ పోతేనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం అనేది సత్యం,, ప్రజల్లోకి పార్టీని పార్టీ విధానాలని బలంగా తీసుకెళ్లాలంటే ఇది సరైన సమయం అని వారు అన్నారు. ప్రజలను ప్రజల మద్దతును పొందే మార్గం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఎన్నో పథకాలు దేశంలో కోట్ల మందికి లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. ప్రతి గ్రామంలోని కార్యకర్తలు అందరూ సన్నద్ధంగా ఉండాలని జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కాటూరి శేషగిరి రావు, మండల ప్రధాన కార్యదర్శ లు సురోజు ఉపేంద్ర చారి, మంద లాజర్, మండల ఉపాధ్యక్షులు రమావత్ శంకర్ నాయక్, నాయకులు మాలోతు లక్ష్మ నాయక్, లంజపల్లి నాగరాజు, కొండ శ్రీను, బెజ్జం సైదులు, కాటా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొ నారు



# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 25 జులై 2025



## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**మిర్యాలగూడ, జూలై జూలై 24( నినాదం):** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మిర్యాల గూడ సబ్ కలెక్టరేట్ పరిపాల న అధికారి శ్రీనివాస్ శర్మకు ఏఐటీయూసీ అనుబంధ వర్కర్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఎండి సయ్యద్ ఆధ్వర్యంలో దిరావత్ లింగా నాయక్, వెంకన్న, రాణి, కుమారి, ఆదిలక్ష్మి, ఎల్లమ్మ, కృష్ణవేణి, కనకమ్మ ,సుమతి లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సయిాద్ మాట్లాడుతూ సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం ద్వారా పాఠశాల వంట కార్యక్రమాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాన్ని విరమించుకో వాలన్నారు. వంటలు చేయడానికి ఎవరూ రాని రోజలలో ధైర్యం చేసి, వంట కార్మికులుగా గత 23 సంవత్సరాలుగా వంటలు చేస్తూ జీవనం సాగిస్తున్న వారి సర్వీసు దృష్ట్యా ఎవ్వరినీ తొలగించకుండా జిఓ జారీచేసి న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రూ.10,000ల వేతనము చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు.కోడిగ్రుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న మెనూ, చార్జీలు సరిపోవడం లేనందున, మెనూ చార్జీలు రూ.25 లకు పెంచాలని, అదేవిధంగా గ్యాసు, వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మమ్మ, బంటు రాజేశ్వరి, నాగమ్మ, మరియమ్మ, రహీమునిసా, విజయలక్ష్మి, సుజాత, లీలావతి, సత్యవతి, సరళ, పద్మ, లక్ష్మి, నాగమణి, వెంకటమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

## బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉద్దీపకము 2వ వర్క్ బుక్ ఆవిష్కరణ

### -ఏటీడీఏ చంద్రమోహన్



**దమ్మపేట, జూలై 24(నినాదం):** ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పార్కలగండి బాలుర ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఉద్దీపక ము రెండవ వర్క్ బుక్‌ను పాఠ శాల ప్రధానోపాధ్యాయులు లా వుడియా రవికుమార్ ఆధ్వర్యం లో ఏటీడీఏ చంద్రమోహన్ ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యా మేధస్సు పెంచే క్రమంలో ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉద్దీపకము రెండవ వర్క్ బుక్ ను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గిరిజన విద్యార్థులు ఉద్దీపకము పుస్తకాలు చదవడం పట్ల ఇంగ్లీషు, తెలుగు రాయడం చదవ డం చాలా సులువుగా ఉంటుందన్నారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలు కూడికలు, తీసివే తలు, గుణకారాలు, బాగాహారాలు విద్యార్థులు బాగా చేయగలుగుతున్నరని అన్నారు. ఉద్దీప కము వర్క్ బుక్ చదవడం వల్ల విద్యార్థుల సామర్థ్యం బయటపడుతుందని ఉద్దీపకము మొద టి వర్క్ బుక్ గత ఏడాది ఆవిష్కరణ అనంతరం ఆశ్రమ పాఠశాలలో అడ్మిషన్లు పెరిగాయి అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉద్దీపకము లాంటి పుస్తకాన్ని తయారు చేయించి న భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి రాహుల్, డిడి మణెమ్మ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కులాస్ పూర్ గ్రామాన్ని సందర్శించిన సీపీ

### -దొంగతనం జరిగిన ఇళ్లను పరిశీలించిన పోలీసు కమిషనర్

### -దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక సిసిఎస్ టీంలు ఏర్పాటు



**నిజామాబాద్ ప్రతినిధి,జులై 24 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కులాస్ పూర్ గ్రామం లో 11 ఇండ్లలో జరిగిన దొంగతనాల ఘటనను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమి షనర్ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడు తూ ప్రజల ఆందోళనను అర్థం చేసుకుంటు న్నామని, ఈ సంఘటన చాలా తీవ్రంగా తీసు కుంటున్నామన్నారు. దొంగతనాలను అన్ని కోణాల్లో విచారణ జరిపించడానికి ప్రత్యేక సీసీఎస్ టీమ్‌లను ఏర్పాటు చేశామ న్నారు. సీసీ కెమెరా ఫుటేజీలు, ఫోరెన్సిక్ ఆధారాలు, గూఢచార సమాచారాన్ని ఆధారంగా తీసుకుని త్వరితగతిన దోషులను పట్టుకుంటామన్నారు. ప్రజలు భయపడవద్దని,మీ భద్రతకు మేము కట్టుబడి ఉన్నామని సీపీ తెలిపారు. ఏవరైనా అనుమానాస్పద వ్యక్తులను గమనించినట్లయితే వెంటనే 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సీపీ వెంట నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి , సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్ , మోపాల్ ఎస్సై సుస్మిత, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## చిన్నగొల్లగూడెంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**దమ్మపేట, జూలై 24(నినాదం):** మండల పరిధిలోని చిన్న గొల్లగూడెం గ్రామంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మచ్చల ముత్యాలు, గాజుబోయిన ఏసుబాబు, మచ్చల వెంకటేశ్వరరావు, మచ్చల శ్రీను, గుర్రం వెంకటరామయ్య, కందుకూరి రాంబాబు, మేకల వెంకటేశ్వరరావు, కందుకూరి మహాలక్ష్ముడు, మంగళగిరి భూషణం, యువ నాయకులు గణేష్, విశ్వనాథం, చిమట మధు, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ ప్రదానం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 24 (నినాదం) :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ ప్రిన్సిపల్ శ్రీమతి అరుణ ప్రియ గురువారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు.నెగోషియేటింగ్ లీవ్ ఎక్స్పీరియన్స్ ఏ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ దళిత్ ఉమెన్స్ రైటింగ్స్ అంశంపై పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమెకు పలు విశ్వవిద్యాలయ ఉప కులపతులు, ప్రొఫెసర్లు, బంధువులు, శ్రేయోభిలాషులు, శుభాకాంక్షలు తెలిపారు.

## అమావాస్య రోజు అన్నదానం ఎంతో పుణ్యం



**అల్వాల్, జూలై 24 (నినాదం న్యూస్) :** అన్నదానం అన్ని దానాల కంటే గొప్పదని, అమావాస్య రోజున అన్నదానం చేయడం వలన ఎంతో పుణ్యం లబిస్తుందని అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం సభ్యుల పేర్కొన్నారు. గురువారం అల్వాల్ పట్టణ పరిధిలోని ఐస్ ఫ్యాక్టరీ వెళ్ళే రోడ్డు పక్కన (జొన్నబండ), అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గుండా జగ్గయ్య, కోశాధికారి ఉప్పల నరేందర్, కార్యనిర్వాహక కార్యదర్శి అయిత సత్యం, సభ్యులు చిదుర శ్రీహరి, గుమ్మడవెల్లి శ్రీనివాస్, పొద్దుటూరు నాగేశ్వరరావు, చంద మల్లేశం, గంగ మల్లేశం, తడక వెంకటేశం, అమర బాలేష్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం ఇచ్చినోళ్లు ఆకలితో ఉన్నారంటే అవమానపడాలే

- 40ఏండ్లు ఓట్లేసినోళ్లకు పైసా సాయం చేయని దుద్దిళ్ళ కుటుంబం
- ఎంబీబీఎస్ చదువుకు సాయం అందించమంటే స్పందించలేదు
- జ్యోత్స్న ఎంబీబీఎస్ చదువు పూర్తి ఖర్చులను మేమే భరిస్తాం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వెల్లడి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఓట్లు వేసి అధికారం, పదవులు ఇచ్చిన పేదవర్గాలు ఇంకా ఆకలితో ఉంటూ సాయం కోరుతున్నారంటే అవమానపడాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. కాటారం మండల కేంద్రా నికి చెందిన గంట వెంకటస్వామి కూతురు గంట జ్యోత్స్న ఎంబీబీఎస్ కోర్సు కోసం అవసరమయ్యే ఖర్చును తామే భరిస్తామంటూ ప్రకటించారు. గురువారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా "గిఫ్ట్ ఏ స్మైల్ " భాగంగా ఎంబీబీఎస్ చదువుతున్న గంట జ్యోత్స్నను కలిసి చదువుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చూసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ తన జన్మదినం సందర్భంగా చేసే కార్యక్రమాలు బీద ప్రజల ఆకలి తీర్చేలా ఉండాలని, వారి కళ్లలో ఆనందం కనబడాలని గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఇందులో భాగంగానే తాము జ్యోత్స్న కుటుంబానికి అండగా నిలుస్తున్నామని తెలిపారు. అయితే కాటారం మండల కేంద్రానికి చెందిన జ్యోత్స్న గత జనవరి మాసంలోనే తన ఎంబీబీఎస్ చదువుకు సాయం చేయాలని కోరుతూ పేదరికం డాక్టర్ కలలకు అడ్డమని పలు పత్రికల్లో సోషల్ మీడియాలో కథనాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో తాము సైతం బీద బిడ్డకు అండగా నిలువాలని ప్రెస్‌మీట్‌లు నిర్వహించామని తెలిపారు. కానీ ఈ నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా ఓట్లు వేసిన దుద్దిళ్ల కుటుంబం బీద బిడ్డ విషయంలోస్పందించలేదన్నారు. ఇన్ని రోజులు దుద్దిళ్ల కుటుంబం స్పందిస్తుందని వేచి చూశామని, కానీ పేదల కష్టాలు, ఆకలి వాళ్లకు అవసరం లేదని, కేవలం ఓట్లు వస్తే నోట్ల సంచులతోవచ్చి ఓట్లు వేయించుకోవడం తప్ప ఇంకేది అవసరం లేదని అర్థం అయిందన్నారు. 40ఏండ్లు ఓట్లు వేసి అధికారం వేస్తే ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఓ పేద కుటుంబంలో జరిగే పెండ్లికో, ఎవరైన చనిపోతనో, గరీబు బిడ్డ చదువులో నయా పైసా సాయం చేయలేదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రతి ఎన్నికల్లో కాటారం మండల ప్రజలు ఆ కుటుంబానికి వేలలో మెజార్టీ ఇస్తుంటారని, అలాంటి మండలానికి చెందిన ఓ బీద బిడ్డకు సాయం చేయాలనే ఆలోచన చేయకపోవడం విడ్డూరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేండ్ల తర్వాత ఓ బీద బిడ్డ తన చదువుకు సాయం చేయాలని కోరడం, అదీ కాటారం కేంద్రంగా దాతల కోసం ఎదురుచూడటం దుద్దిళ్ల కుటుంబానికే అవమానమని ఆయన అన్నారు. ఓట్ల సమయంలో పేదలపై చూపించే ప్రేమ అధికారం లోకి వచ్చిన తర్వాత ఎందుకు చూపించడం లేద న్నారు. తన తండ్రి ఆశయాలను నెరవేర్చుతానంటూ ప్రతిసారి మాట్లాడుతున్న మంథని ఎమ్మెల్యే తన తండ్రి ఆశయాలు ఏంటో ఇప్పటి వరకు చెప్పలేదని, నియోజకవర్గ ప్రజలను చీకట్లో ఉంచడమే తండ్రి ఆశయమా అని ఆయన అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన తాను తన తల్లి చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకుని పదేండ్లుగా సాయం చేస్తున్నానని, సేవ చేయడం అంటే కన్పించాలే కానీ మాటల్లో కాదని హితవు పలికారు. తన ఎంబీబీఎస్ కలను నెరవేర్చాలంటూ సోషల్ మీడియా ద్వారా సాయం కోరిన బీదబిడ్డను ఆదరించాలనే ఆలోచన అధికార పార్టీ నాయకుల కు లేదా అని జయశంకర్ భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ అన్నారు.

**నాలాంటోళ్లకు సాయం చేస్తా...గంట జ్యోత్స్న**

తాను ఎన్ని కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ నా లక్ష్యాన్ని నెరవేర్చుకుంటున్నానో అలాంటి పరిస్థితులు మరొకరికి రాకుండా చూసుకుంటానని ఎంబీబీఎస్ విద్యార్థి గంట జ్యోత్స్న అన్నారు. తన చదువుకు అవసరమైన ఆర్థికసాయం అందించేందుకు ముందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు రుణపడి ఉంటానని, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

### కృత్రిమ మేధస్సు ద్వారా ప్రతి విద్యార్థి

## కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా చర్యలు



**ఖమ్మం, జూలై24(నినాదం):** కృత్రిమ మేధస్సు ద్వారా ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు.విద్యా శాఖ కార్యదర్శి, విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం ఎన్.ఎస్.పి. కాలనీ లోని ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక పాఠశాలలోని కృత్రిమ మేధస్సు (ఏఐ) పై ఏర్పాటు చేసిన ఏఐఎక్స్ఎల్ ల్యాబ్ ను, 4వ తరగతిలో విద్యా బోధనను విద్యాశాఖ కార్యాదర్శి పరిశీలించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు.ఏఐ కంప్యూటర్ ల్యాబ్ లో పిల్లలకు ఏం నచ్చింది, కంప్యూటర్ పాఠం అనుభవం ఎలా ఉంది, చదవడం సులభంగా వస్తుందా, అర్థం అవుతుందా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 4వ తరగతిలో బోధన తీరును పరిశీలించిన విద్యా కార్యాదర్శి మంచి బోధనా పద్ధతులను అనుసరిస్తున్న ఉపాధ్యాయురాలు వలసాల ఉమను అభినందించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు పెంపోందించేందుకు ఏఐ ల్యాబ్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రస్తుతం ఉన్న స్థితిగతుల ఆధారంగా కంప్యూటర్ లో బోధన జరుగుతుందని, పిల్లలకు చదవడం, చదివింది అర్థం చేసుకోవడం ఏఐ బోధనతో మరింత సులభతరం అవుతుందని అన్నారు. తెలుగు, ఆంగ్లం, బేసిక్ మ్యాథ్స్ ను ఏఐ ద్వారా విద్యార్థులు క్రమ పద్ధతిలో నేర్చుకునేందుకు అవకాశం లభించిందని అన్నారు. పాఠశాలలో ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల చదువుతున్నారని తెలుసుకున్న విద్యా శాఖ కార్యదర్శి పాఠశాల సిబ్బందిని అభినందించారు. మన పాఠశాలకు వచ్చిన పిల్లలు వేరే పాఠశాలకు వెళ్లకుండా చూసుకోవాలని, 5వ తరగతి తర్వాత ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వైపు వెళ్లేలా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ద్వారా విద్యా బోధన ప్రారంభించామని 1 నుంచి 5వ తరగతి వరకు ఏఐ బోధించే పాఠాలను ఒక యాప్ కు అనుసంధానించి ప్రతి విద్యార్థి పురోగతి ఏ విధంగా ఉంటుందో అధ్యయనం చేస్తున్నామని అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ లో 30 కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజూ విద్యార్థులకు ఏఐ ల్యాబ్ తరగతి ఉండేలా షెడ్యూల్ రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి నెలా పిల్లల పురోగతిపై సమీక్షలు పెట్టుకోవాలని, ఖమ్మం నగరాన్ని ప్రాథమిక విద్యలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ ఆకస్మిక తనిఖీలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి, సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి - జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్.సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, హెడ్ మాస్టర్ బుర్రీ వెంకన్న, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**గుండాల జులై 24(నినాదం):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు గుండాల మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, మండల యువజన అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్టీ సెల్ నాయకులు పొంబోయిన సుధాకర్, మండల అధికార ప్రతినిధి డాక్టర్ రాము, గడ్డం వీరన్న, గంగాధరి ప్రమోద్, సనప రవి, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల సతీష్, మోకాళ్ళ అనిల్, కుంజ సుధాకర్, వాగబోయిన బాటయ్య, బొమ్మెర్ల శ్రీకాంత్, రామటెంకి అనిల్, గుండాల మండలం సోషల్ మీడియా అధ్యక్షులు మోకాళ్ళ పవన్ కళ్యాణ్ దొర తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



మంచిర్యాల ప్రతినిధి, జులై 24(నినాదం):జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ఆసుపత్రులలో అవసరమైన అన్ని వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం అయినందున విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులతో సీజనల్ వ్యాధులపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, రోగులకు అందించే చికిత్సలు, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం మండలంలోని ముత్యంపల్లి గ్రామపంచాయతీ ఆదర్శ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హాజరు పట్టికలను పరిశీలించి పాఠశాలలో వంటశాల అవసరం తెలుసుకొని మంజూరు చేయాలని తెలిపారు. 10వ తరగతి 2 బ్యాచ్ల విద్యార్థులకు స్వయంగా పాఠాలు నేర్పించి వారి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మౌలిక సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమున్న మూత్రశాలలను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని గుత్తేదారును ఆదేశించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మంచిర్యాల ప్రతినిధి, జూలై 24(నినాదం):** బారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నస్పూర్ లోని జిల్లా బారాస కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దివాకర్ రావు మాట్లాడుతూ కేటీఆర్ హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలో గొప్ప నగరంగా తీర్చిదిద్దాడని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఐటి పరిశ్రమలు తీసుకురావడంలో కృషి చేశాడని పేర్కొన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కూరి సుబ్బయ్య, వంగ తిరుపతి, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పొట్యాలలో పర్యటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్..



**గోదావరిఖని జులై 24 (నినాదం):** పల్లె బాట కార్యక్రమంలో భాగంగా పొట్యాల గ్రామం లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. గురువారం రోజున అంతర్గాం మండలంలోని ఆకెనపల్లి,ఎక్లస్పూర్,పొట్యాల, విస్సంపేట, మద్దిర్యాల గ్రామంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ పల్లెబాట కార్యక్రమం చేపట్టడం జరిగినది. అనంతరం గ్రామంలో పర్యటించి వారి బాగోగులను తెలుసుకుంటూ ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అయన అన్నారు.

## బొడ్డుపల్లి ఆధ్వర్యంలో కేటీ రామరావు జన్మదిన వేడుకలు..



**గోదావరిఖని జులై 24 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు...తెలంగాణ రాష్ట్ర ఐటీ ఐకాన్, లెజెండరీ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు కేటి రామరామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని రామగుండం పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఏ పవర్ హౌస్ వద్దగల అంగన్వాడి బడిలో పిల్లల మధ్య కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్, నాయకులు శిరంశెట్టి శ్రీనివాస్,శివరాత్రి గంగాధర్,మాడిశెట్టి రవి, సారయ్య నాయక్, ధారంగుల కుమార్, ఆసాది వేణుగోపాల్, మడ్డి అన్వేష్, కత్తిరమల నర్సింగ్ మాచర్ల నరేష్, పార్నంది జస్వంత్, కాగితాల సాయికృష్ణ,కందుల మల్లేష్, పుల్లకొల్ల ప్రశాంత్, చాంద్ పాషా, అధిక సంఖ్యలో యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ధర్మారం జులై 24 (నినాదం):** మండల కేంద్రంలో పేకాట ఆడుతుండగా, పక్క అందిన సమాచారం మేరకు పోలీసులు దాదులు నిర్వహించి నలుగురు వ్యక్తుల నుండి 10650, రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు ధర్మారం ఎస్ ఐ ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఏఎస్ఐ అబ్దుల్ జలీల్ సిబ్బంది ధర్మారం లోని ఓ ఇంటిపై దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న తిరుపతి , భూమయ్య, దేవదాస్, తిరుపతిలను పట్టుకుని వారి వద్ద నుండి 10,650 రూపాయల నగదు 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## ప్రతిమ హస్పిటల్ వారి ఉచిత బస్ సేవలు




**మంథని జులై 24 (నినాదం):** మంథని, ముత్తారం , మల్హార్ రావు, కమాన్ పూర్ రామగిరి మండలాల పరిసర ప్రాంత ప్రజలకు ప్రతిమ హస్పిటల్ వారి ఉచిత బస్ సౌకర్య సేవలు అందిస్తున్నట్లు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం, ఫౌండేషన్ రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమ వారం నుండి శనివారం వరకు ఉదయం 8 గంటల కు మంథని నుండి బయలుదేరు తుందని, ఈ మండలాల ప్రజలు వైద్య సేవల నిమిత్తం వినియోగించుకోగలరని వారు కోరారు. మరిన్ని వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సదానందం 9705309496, ఫౌండేషన్ రాజశేఖర్ 8099816107 ఫోన్ నెంబర్ లలో సంప్రదించగలరని వారు సూచించారు.

# విద్యా రంగానికి ప్రభుత్వం పెద్దపీట

**కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి**



**మహేశ్వరం, జులై 24 (నినాదం) :** ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల మైసిగండి లో ప్రభుత్వం మంజూరు చేసిన మంచినీరు కోసం 6 లక్షలతో ఆర్వో వాటర్ ఫిల్టర్ ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు అలాగే విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడిన నోట్ బుక్స్, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, నైట్ డ్రెస్, స్పోర్ట్స్ డ్రెస్, ట్రంక్ బాక్స్, ఎమ్మెల్యే గారు విద్యార్థులకు అందజేసినారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చదువుని ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నతంగా ఉంటుందని అందుకోసం ప్రభుత్వం కల్పించిన వసతులను వినియోగించుకొని మంచి ఫలితాలను సాధించి తండ్రి దండులకు, పుట్టిన ఊరుకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, చదివిన పాఠశాలకు పేరు తేవాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలు సూచనలు సలహాలు అందించి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు ఎప్పుడు ఎవరు చేయని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యార్థుల కోసం కాస్మొటిక్ చార్జలు 200 శాతం మెస్ చార్జీలు 40 శాతం పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందే విధంగా చర్యలు తీసుకున్నరన్నారు విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఐఐటీ ఐఐఐటీ రాణించాలని ఉన్నత దశకు చేరుకోవాలని రిజర్వేషన్ లు ఉపయోగించు కొని బంగారు భవిష్యత్ సాధించాలని కోరారు మండలం లో అన్ని స్కూల్ లో కంటే మంచి ప్రతిభ కనబరుస్తూలో ఉత్తీర్ణత శాతం మెరుగ్గా కనబరుస్తున్న విద్యార్థుల ను, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు అనంతరం పాఠశాల వసతి గృహంలో ఆవరణంలో రెండు కోట్ల 70 లక్షల నిధులతో నిర్మాణంలో ఉన్న అదనపు గదులు మరియు డైనింగ్ హాల్ పనులు పరిశీలించి, నిర్మాణం నాణ్యతలను పాటించాలనికి కాంట్రాక్టర్లకు సూచనలు ఇచ్చారు. అనంతరం మరియు పాఠశాల భవనంలో మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అశాంతి గృహ విద్యార్థులకు మెస్ మరియు కాస్మటిక్ చార్జీలు పెంచడం వల్ల విద్యార్థులు సంపూర్ణ పౌష్టిక ఆహారం అందజేయబడుతుందని ఉత్తమ రీతిలో విద్యాబోధన జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి గారు పునరుద్ఘటించారు, వసతి గృహంలో పాఠశాల మరియు వసతి గృహంలో అదనపు మౌలిక వసతుల కల్పనకు హామీ ఇచ్చినారు. టిపిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ విద్యార్థుల అభ్యర్థన మేరకు మైక్ సెట్ మరియు క్రీడా సామాగ్రిని అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆయిల్లా శ్రీనివాస్ గౌడ్ గారు, ఆమనగలు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి యాట గీత నర్సింహా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి %ణజజ% జనరల్ సెక్రెటరీ నేనావత్ భీక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, మండల పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్,మాజీ సర్పంచ్ మాదారం శేఖర్ గౌడ్,చేగురి వెంకటేష్, జవహర్ లాల్ నాయక్, నరేష్ నాయక్, హీరా సింగ్, కాసు శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణ,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోసు రవి, శవినోద్ కుమార్ తులసి రామ్ నాయక్, సుమన్, మధు, నర్సింహా, మల్లేష్, ఇతర ప్రజాప్రతినిధులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే పాపయ్య వసతి గృహ సంక్షేమ అధికారి వి బాలరాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు స్థానికులు పాల్గొన్నారు..

# గ్రాట్యుటీ అందజేత



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 24 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర రాజధాని లో గల దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ వెంకట్రావు చేతుల మీదుగా ప్రప్రదంగా అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుంచి సూర్యాపేట శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం రిటైర్డ్ అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ కు గురువారం గ్రాట్యూటీ 8 లక్షల రూపాయల పత్రమును అందజేశారు. అదేవిధంగా రామలింగేశ్వర స్వామి దేవాలయం స్వీపర్ పాపమ్మ స్ కు 8 లక్షల గ్రాటివిటీ, అర్చకులు బాలకృష్ణ రామలింగేశ్వర స్వామి టెంపుల్ ఆరోగ్య భీమా కింద 3 లక్షలు, రఘుపతి మెడికల్ కింద 15000 , అర్చకులు సుహాస్ ఆశాయి నీలకంఠేశ్వర స్వామి టెంపుల్ నిజామాబాద్ కూతురి మ్యారేజ్ కొరకు రెండు లక్షల రూపాయలు అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుంచి విడుదల చేస్తూ వారికి మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ వెల్ఫేర్ బోర్డు సభ్యులు కాందూరి కృష్ణమాచారి జక్కాపురం నారాయణస్వామి ధూపదీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు పి, శ్రీకాంత్ స్వామి, అర్చక వెల్ఫేర్ బోర్డు రాష్ట్ర అధికారి అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ రావు, డి సి కృష్ణ ప్రసాద్, వివిధ జిల్లాల అర్చకులు, అర్చక రాష్ట్ర జేఏసీ కన్వీనర్ బద్రి నారాయణ చార్యులు, పరాశరం రవీంద్ర చార్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంలోనే కమిషనర్ వెంకట్రావు ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులతో అర్చక సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి,అర్చక ఇన్సూరెన్స్ హెల్త్ కార్డుల, పెన్షన్ ఏర్పాట్లపై సమీక్ష చేశారు . ఈ ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ఏ విధంగా అర్చకులకు, ఉద్యోగులకు, ధూప దీప నైవేద్య అర్చకులకు బెనిఫిట్స్ ఏ విధంగా వస్తాయో దానికి అనుగుణంగా ఒక ప్రణాళిక రూపొందించి ఇవ్వడం వలన అర్చక వెల్ఫేర్ ట్రస్ట్ నుండి నిధులు కేటాయించడానికి అవకాశం ఉంటుందని కమిషనర్ తెలిపారు . వారం రోజులలో పూర్తిస్థాయి నివేదిక అందించాలని అడిషనల్ కమిషనర్ శ్రీనివాసరావుకు సూచించారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**అల్వాల్, జూలై 24 (నినాదం) :** అల్వాల్లో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించుకున్న ఆల్వాల్ సర్కిల్ బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంబీసీ చైర్మన్ నంది కంటి శ్రీధర్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి, సబితా అనిల్ కిషోర్, ఈ సేవ వద్ద జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి న తదినంతరం పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ మరియు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కెసిఆర్ కిట్టు ను టిఆర్ఎస్ నాయకుల మధ్యన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, శ్రీనివాస్, ఢిల్లీ పరమేష్, చరణ్ గిరి, ప్రభాకర్, సూర్య ప్రకాష్ రెడ్డి, నార్ల సురేష్, ప్రశాంత్ రెడ్డి, ,పవన్, యాదగిరి గౌడ్ , అరవింద్ , రహమత్ ఖాన్, శంకర్ , సాజిద్, సరిత ముదిరాజ్, రమేష్ , సులోచన, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**వసతులు, ఇబ్బందులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, జులై24,(నినాదం):** విద్యార్థులు ఇష్టంగా చదువుకుని మంచి ఫలితాలను సాధించాలని, అందుకు అవసరమైన వసతులను కల్పిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం శామీర్ పేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి విజయ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులు ఎన్ని ఉన్నాయని హెడ్ మాస్టర్ ను అడిగారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్లు అవసరమని హెడ్ మాస్టర్ తెలుపగా, ఇంజనీర్లతో అంచనాలు వేయించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టరు సూచించారు. అనంతరం సిలబస్ ఎంత వరకు అయినదని, భోజనం ఎలా ఉంటుందని, హెడ్ మాస్టర్ అడిగినవి కాకుండా ఇంకేమైన మీకు సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టరు అడిగారు. అన్ని సౌకర్యాలు బాగున్నాయని, మధ్యాహ్న భోజనం కూడా బాగుంటుందని విద్యార్థులు సమాధానమిచ్చారు. కలెక్టర్ పాఠశాలనంతా కలియ తిరిగి పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులకు అర్థం కాకుండా గంటల తరబడి తరగతులు తీసుకోవడం కంటే వారికి సులువుగా సారాంశం అర్థమయ్యేలా ఎలా చెప్పాలనే అంశాలను గ్రహించాలని టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు గౌరారం గోపాల్, ఎండీత అలీముద్దీన్**



**కొడంగల్, జులై 24 (నినాదం) :** ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని,ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం బొంరాస్ పేట్ మండల తహసిల్దార్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోలేని ఉపాధ్యాయ సర్వీస్ సమస్యలను మరియు ఆర్థికమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ప్రభుత్వ ఉద్యోగుల సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని అన్ని క్యాడర్ల ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ల షెడ్యూల్ ను వెంటనే ప్రకటించాలని, 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని కొత్తగా ఏర్పడిన జిల్లాలకు డిఇఓ పోస్టులను మంజూరు చేయాలని పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే ఉద్యోగులకు పిఆర్సి ఇవ్వాలని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు వెంటనే వాళ్ళ సొంత జిల్లాలకు సర్దుబాటు చేయాలని లేఖలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేష్ మండల నాయకులు సర్దార్ అన్వార్ క్రిజర్ నరేందర్ గౌడ్ రవి,రాఘవేందర్ తిరుపతయ్య రమేష్ శ్యామలయ్య సుభాష్ చంద్రబోస్ మధుకర్ ,బాల్ రాజ్, రమేష్,లక్ష్మి, పాల్గొన్నారు.

# మూసి డ్యామ్ పరివాకాపు గ్రామాలకు హెచ్చరిక

**నల్లగొండ ప్రతినిధి జూలై 24 (నినాదం) :** మూసీ ప్రాజెక్ట్ యొక్క పరివాహపు (క్యాచ్మెంట్ ఏరియా) ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల, మూసి ప్రాజెక్టులోకి ఇన్ఫ్లోస్ వస్తున్నాయి. ప్రస్తుతం మూసీ ప్రాజెక్టుకు 1427 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. కావున అనగా 25నాడు ఉదయం 08:00 గంటలకు మూసి ప్రాజెక్ట్ యొక్క రెండు క్రస్ట్ గేట్ల నుండి 1260 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. కావున, సూర్యాపేట మరియు నల్గొండ జిల్లాలలోని మూసీ నది పరివాహక గ్రామస్తులందరూ చాలా జాగ్రత్తగా ఉండాలని మనవి.సూర్యాపేట జిల్లా సూర్యాపేట రూరల్, రత్నపురం,రామవరం,హనుమంతండా, వెంకటరాంపూర్ట్, టేకుమట్ల,నంద్యాలగూడెం,కొంకతిమ్మని అన్నారం, సర్కిల్పేట, కసరాబాద్, పెనపహాడ్ మండలంలోని అన్నాజీపురం అనంతరాము,దోసపహాడ్, నేరేడుచర్ల మండలంలోని గ్రామాలు మండలం సజ్జపురం,గంటావారి గూడెం,యెల్లారం,సోమవరం,చింత కుంట్ల,పులగంబండ తండా,మూసి సింగారం పాలకీడు మండలంలోనిఎల్లాపురం,శూన్యపహాడ్ గ్రామాల్లోని ప్రజలు అదేవిధంగానల్గొండ జిల్లా కేతపల్లి మండలంలోని గ్రామా లుబొప్పారం,కాసనగోడు చీకటిగూడెం,కొత్తపేట,ఉప్పలపహాడ్, కొప్పుల్, భీమారం, వేములపల్లి మండలం లోని గ్రామాలు అమంగల్, లక్ష్మీదేవి గూడెం,రావులపెంట,రాజాపేట మిర్యాలగూడ మండలం గ్రామాలు నరసింహుల గూడెం, తక్కెలపాడు, తడక మల్ల, ఉట్లపల్లి,కాల్వపల్లి సుబ్బారెడ్డి గూడెం, ఆలగడప,రాయనపాలెం,,ముల్కల్ కాల్వ దామచర్ల మండలం,కేశవాపూర్, తెటెకుంట తండా, దామరచర్ల వాడపల్లి,వజీరాబాద్ గణేష్ పాడు తదిత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ఇరిగేషన్ డివిజన్ నెం.1, సూర్యాపేట తెలిపారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**జిన్నారం జూలై 24 (నినాదం) :** సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి కోమల్ కోరారు. వర్షాకాలంలో సిజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్న గడ్డపోతారం మున్సిపాలిటీ నందు జిన్నారం వైద్య సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య సహకారం , సమన్వయంతో గురువారం జిన్నారం గడ్డపోతారం మున్సిపాలిటీ కార్యలయంలో ఏర్పాటు చేసిన సదస్సు అవగాహన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాల సీజన్ ప్రారంభమైనందున నీటి నిలవలలో దోమలు పరిగి దోమ కాటు వలన డెంగీ, మలేరియా, బోదకాలు, చికన్ గున్యా వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున వివిధ శాఖల అధికారులు సమన్వయంతో గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంతేకాకుండా వారానికి రెండు సార్లు డ్రైడె కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పాలకవీడు మండలంలో బీజేపీ సన్నాహక సమావేశం

**హుజూర్‌నగర్ పాలకవీడు, జులై 24 (నినాదం) :** ఈరోజ పాలకవీడు మండలం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రామావత్ నరి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల సనాహక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి మండల ఇంచార్జ్, ఎంపిటిసి ఎన్నికల ప్రభారీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్ధనబోయిన విజయకుమార్, జడ్పీటీసీ ప్రభారి జనిగల శ్రీను, కన్వీనర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండ్రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా విచ్చేసినారు,,, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రభారీలు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని బలోపేతం చేస్తూ ఈ స్థానిక ఎన్నికలే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతి ఓటును ఉపయోగించుకుంటూ గెలుచుకుంటూ పోతేనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం అనేది సత్యం,, ప్రజల్లోకి పార్టీని పార్టీ విధానాలని బలంగా తీసుకెళ్లాలంటే ఇది సరైన సమయం అని వారు అన్నారు. ప్రజలను ప్రజల మద్దతును పొందే మార్గం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఎన్నో పథకాలు దేశంలో కోట్ల మందికి




లబ్ధి చేకూర్చినట్లు గుర్తు చేశారు. ప్రతి గ్రామంలోని కార్యకర్తలు అందరూ సన్నద్ధంగా ఉండాలని జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కాటూరి శేషగిరి రావు, మండల ప్రధాన కార్యదర్శ లు సురోజు ఉపేంద్ర చారి, మంద లాజర్, మండల ఉపాధ్యక్షులు రమావత్ శంకర్ నాయక్, నాయకులు మాలోతు లక్ష్మ నాయక్, లంజపల్లి నాగరాజు, కొండ శ్రీను, బెజ్జం సైదులు, కాటా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొ నార

# పట్టణంలో ఉపాధి హామీ పనులను కల్పించి పేదలను ఆదుకోవాలి : సీపీఎం డిమాండ్

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 24 (నినాదం) :** పట్టణంలో ఉపాధి హామీ పనులను కల్పించి పేదలను ఆదుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు రెండు రోజుల శిక్షణా తరగతుల్లో భాగంగా




గురువారం పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతులను సిపిఎం నగర కార్యదర్శి సుజాత అధ్యక్షత ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు మాట్లాడుతూ గ్రామాల్లో పనులు తగ్గిపోవడంతో పేద ప్రజలు పట్టణాలకు వలసలు పెరుగుతున్నారని పట్టణాల్లో కూడా ఉపాధి లభించక అనేకమంది పేదలు ఇబ్బందులతో కుటుంబ పోషణ కు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఉపాధి అవకాశాలను పెంచటానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పట్టణాల్లో కూడా ఉపాధి హామీ పనులను ప్రారంభించి ప్రజలను ఆదుకోవాలని తద్వారా పేదరికం కొంతైనా తగ్గి వారికి ఉపశమనం కలుగుతుందని ఆయన డిమాండ్ చేశారు. నగరంలోని శివారు కాలనీలో మురికివాడల్లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు గ్రామీణ పేదల ఉపాధి హామీ పనులకే నిధులు తగ్గించటం సరైనది కాదని కేవలం కంపెనీలకు సంపదను కట్టబెట్టడం కాకుండా ఆదుకోవాల్సిన బాధ్యత పై ఉందని ప్రధానంగా విద్య వైద్య సదుపాయాలను ప్రభుత్వం నిర్వహించాలని తద్వారా పేదలకు కొన్ని ఖర్చులు తగ్గే అవకాశం ఉంటుందని అందుకొరకు ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ప్రజలు పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. పట్టణాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం దళారులు అధికార పార్టీ కార్యకర్తలు లబ్ధిదారుల వద్ద పదివేల నుండి 50 వేల రూపాయల వరకు డిమాండ్ చేస్తూ డబ్బులు ఇచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పైరవీలు చేస్తున్నారని దాని మూలంగా అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవటానికి అవకాశం లేకుండా పోతుందని ఆయన ఆరోపించారు. ఉత్తం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరపటానికి కృషి చేయాలని అందుకు ప్రజలు ప్రభుత్వ హామీల అమలు కొరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు నరేష్, అనిత, దీపిక, కార్యకర్తలు శ్రీదేవి, రేఖ యశోద అమృత స్వప్న సంధ్య, శంషుద్దీన్, అంజయ్య తదితరులతో పాటు కార్యక్రమం పాల్గొన్నారు.

# ఘనంగా కల్వకుంట్ల వారసుడి జన్మదిన వేడుకలు

**మాదారంలో అంబరాన్నంటిన జన్మదిన సంబరాలు**

**జిన్నారం జూలై 24 (నినాదం) :** బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, కల్వకుంట్ల వారసుడు, తారక రామారావు జన్మదినోత్సవం సందర్భంగా గురువారం సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల గడ్డపోతారు మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మండల నాయకులు, గ్రామస్తులందరికీ పంచారు. అనంతరం మొక్కలు నాటి సంబరాలు జరుపుకున్నారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకుడు, జిన్నారం వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ గౌడ్ మాట్లాడుతూ.... బీడు భూములు, కొండలు గుట్టల తొ ఎడారిగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాల్లో పచ్చని మాగానీ గల సుభిక్షమైన తెలంగాణను సహకారం చేసిన కేసీఆర్ తనయుడు కల్వకుంట్ల తారక రామా



రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి కోరుకుంటున్నాడని ఆయన అన్నారు. అంతే కాకుండా ఐటి రంగంలో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ ను జాతీయస్థాయిలో నిలబెట్టిన ఘనత కేవలం కేటీఆర్ కే దక్కుతుందని అన్నారు. అంతే కాకుండా గడ్డి సైతం మొలవదు అన్న తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో పరిశ్రమలను, ఐటీ కారిడార్లు ను సాధించిన మహా నాయకుడు కేటీఆర్ అని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ ప్రజలు నిత్యం కాంగ్రెస్ పార్టీ నీ, ఆ పార్టీ నాయకత్వాన్ని శపించడమే లక్ష్యంగా సాగుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిన్నారం మండల వ్యాప్తంగా గ్రామ, గ్రామాన కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్, శివరాజ్, ఆంజనేయులు, నరేందర్, జనార్ధన్, ప్రభాకర్ రెడ్డి, భార్గవ్, సత్యనారాయణ, రవీందర్, మోహన్, గణేష్, రామకృష్ణ, ఆంజనేయులు, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రాజు, సతీష్, ఆంజనేయులు, ఖదీర్, బిక్షపతి, శ్రీనివాస్, రమేష్, నర్సింగ్ రావు, విష్ణు, మల్లేష్, మహేందర్, రాజు గౌడ్, భవాని సింగ్, శ్రీను, నిఖిల్, గణేష్, బాలేష్, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.